# Virtual Summit between India's Prime Minister Narendra Modi and Denmark's Prime Minister Mette Frederiksen

September 27, 2020

---

# భారత్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు డెన్మార్క్ ప్రధాన మంత్రి మెటే ఫ్రెడెరిక్సెన్ మధ్య వర్చువల్ సదస్సు

సెప్టెంబర్ 27, 2020

1. భారత్ ఆతిథ్యంలో పీఎం మరియు డెన్మార్క్ ప్రధాన మంత్రి మెటే ఫ్రెడెరిక్సెన్ మధ్య సెప్టెంబర్ 28, 2020న వర్చువల్ ద్వైపాక్షిక సదస్సు జరుగుతోంది.

2. క్రమం తప్పకుండా జరిగే అత్యున్నత స్థాయి సంప్రదింపులు భారత్-డెన్మార్క్ ద్వైపాక్షిక సంబంధాలకు కొలమానంగా నిలుస్తున్నాయి. అలాగే చరిత్రాత్మక సంబంధాలు, సారూప్యమైన ప్రజాస్వామ్య సాంప్రదాయాలు మరియు ప్రాంతీయ, అదేవిధంగా అంతర్జాతీయ శాంతి ఇంకా స్థిరత్వాల విషయంలో సహకారాత్మక ఆకాంక్షల ఆధారంగా ఇరు దేశాల మధ్య బలమైన బంధం పెనవేసుకుంది.

3. భారత్ మరియు డెన్మార్క్ దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2016లో 2.82 బిలియన్ డాలర్ల నుంచి 2019లో 3.68 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందింది. అంటే 30.49% ఎగబాకింది. నౌకాయానం, పునరుత్పాదక ఇంధనం, పర్యావరణం, వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, స్మార్ట్ అర్బన్ డెవలప్మెంట్ వంటి రంగాల్లో సుమారు 200 డెన్మార్క్ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాయి. ‘మేకిన్ ఇండియా’ స్కీమ్ కింద పలు దిగ్గజ డానిష్ కంపెనీలు కొత్త తయారీ కర్మాగారాలను నెలకొల్పాయి. డెన్మార్క్‌లో ఐటీ, పునరుత్పాదక ఇంధనం మరియు ఇంజినీరింగ్ రంగాల్లో సుమారు 25 భారతీయ కంపెనీలు కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి.

4. ఈ సందర్భంగా మేధోపరమైన సంపత్తి విభాగంలో భారత్-డెన్మార్క్ దేశాల మధ్య సహకారానికి ఒక ఎంఓయూపై సంతకాలు జరుగుతాయి.

అంతర్జాతీయ సోలార్ అలయెన్స్ (ఐఎస్ఏ)లో డెన్మార్క్ కూడా చేరుతుండటం ఈ సదస్సులో మరో ముఖ్యమైన అంశం కానుంది.

5. అనాదిగా ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల నేపథ్యంలో ద్వైపాక్షిక బంధం విస్తృత కార్యాచరణను రెండు దేశాల నేతలు సమగ్రంగా సమీక్షించేందుకు ఈ వర్చువల్ ద్వైపాక్షిక సదస్సు ఒక అవకాశాన్ని కల్పించనుంది. అదేవిధంగా పరస్పర ప్రయోజనం కలిగిన కీలక అంశాలపై బలమైన మరియు లోతైన సహకారాత్మక భాగస్వామ్యం కోసం విస్తృతమైన రాజకీయ దిశానిర్దేశం కల్పించేందుకు కూడా ఈ సదస్సు దోహదం చేయనుంది.

**న్యూఢిల్లీ**
**సెప్టెంబర్ 27, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.